పోచమ్మ ఆలయ అభివృద్ధికి రూ.5లక్షల విరాళం

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దాతలు, కమిటీ సభ్యులు

దామెర, ఆగస్టు 11 : మండల కేంద్రం లో నిర్మిస్తున్న పోచమ్మ ఆలయంలో దర్వాజ ఏర్పాటు పూజలు ఆదివారం ఘనంగా జరిగాయి. వేద బ్రాహ్మణులు నూతన ఆలయంలో పోచమ్మ అమ్మవారు కొలువై ఉండే గర్భగుడి వద్ద ఏర్పాటు చేసే దర్వాజకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దామెరకు చెందిన ఎన్ ఆర్ఐ ఎర్ర స్వప్న తన తండ్రి మధుసూదన్‌రెడ్డి జ్ఞాపకార్థం పోచమ్మ ఆలయం, శివాలయ అభివృద్ధి కోసం రూ.5లక్షల విరాళాన్ని శివం టెంపుల్ ట్రస్ట్‌కు అందజేశారు. అనంతరం ఈ నెల 19, 20, 21వ తేదీల్లో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ కరపత్రాలను అభివృద్ధి కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ తాటికొండ రాజేందర్, మాజీ సర్పంచ్ శ్రీరాంరెడ్డి, శివం ట్రస్ట్ చైర్మన్ బిల్లా రమణారెడ్డి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించకుంటే చర్యలు

కాజీపేట ఆర్పీఎఫ్ సీఐ సంజీవరావు

ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సీఐ సంజీవరావు

కాజీపేట, ఆగస్టు 11 : రైల్వే ప్రాంగణంలో ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించకుంటే రైల్వే చట్టం ప్రకారం చర్యలు తప్పవని కాజీపేట ఆర్పీఎఫ్ సీఐ సంజీవరావు హెచ్చరించారు. కాజీపేట రైల్వే స్టేషన్ అడ్డాలోని ప్రతాపరుద్ర ఆటో యూనియన్ ఆటో డ్రైవర్లకు ఆదివారం పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైల్వేస్టేషన్ ఏరియాలో ఆటో డ్రైవర్లు ఇష్టారాజ్యంగా నిలిపి, ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్నారన్నారు. ఆటో డ్రైవర్లు క్యూ పద్ధతి పాటించి, వారిని జాగ్రత్తగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. మల మూత్రాలను ఎక్కడపడితే అక్కడ విసర్జించడంతో ప్రాంతమంత దుర్వాసన వస్తోందన్నారు. ఆటోల్లో అనుమానిత వ్యక్తులు ఎక్కితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు మెట్ల నర్సింగ్, గడ్డం నరహరి, సంతు, శంకర్‌నాయక్, పాలడుగుల రవి, సత్యనారాయణ పాల్గొన్నారు.

గూడెప్పాడ్ జంక్షన్

గూడెప్పాడ్ జంక్షన్‌లో సమస్యల తిష్ట

పట్టించుకోని అధికారులు

ఆత్మకూరు, ఆగస్టు 11 : గూడెప్పాడ్ జంక్షన్‌లో సౌకర్యాలు శూన్యం అంటూ ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ములుగు, పరకాల, వరంగల్ పట్టణాలకు వేలాది వాహనాలు ఈ జంక్షన్ నుంచి వెళ్తుంటాయి. కానీ సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. గతంలో గూడెప్పాడ్ సెంటర్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం కోసం ఒక బస్ షెల్టర్ ఉండేది. రోడ్డు వెడల్పు సమయంలో ఆ బస్సు షెల్టర్‌ను తొలగించారు. అప్పటి నుంచి మళ్లీ బస్ షెల్టర్ నిర్మించలేదు. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని బస్ షెల్టర్, మరుగుదొడ్లు నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అధ్వానంగా మరుగుదొడ్లు

కాలేజీలో తలుపులు లేకుండా నిరుపయోగంగా ఉన్న మూత్రశాలలు

సమస్యల్లో వృత్తి విద్య జూనియర్ కాలేజీ

- అధ్వానంగా మరుగుదొడ్లు.. విరిగిన తలుపులు
- కాలేజీలోనే ఇంటర్ విద్యాశాఖాధికారి ఆఫీస్
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

కాలేజీ ఆవరణ గుంతల్లో నిలిచిన నీళ్లు, ఏపుగా పెరిగిన చెట్లు..

మరుగుదొడ్లకు విరిగిపోయిన తలుపులు..

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 11 : హనుమకొండలోని ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కాలేజీ సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నది. కాలేజీలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వ కాలేజీల్లో పేద, మధ్య తరగతి విద్యార్థులే ఎక్కువగా చదువుతుంటారు. హనుమకొండలోని వొకేషనల్ జూనియర్ కాలేజీలో సుమారు 700 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రతి సంవత్సరం కాలేజీలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నా మౌలిక సౌకర్యాలు కరువయ్యాయి. జిల్లా కేంద్రం కావడం వల్ల మారుమూల గ్రామాల నుంచి వచ్చి ఈ కాలేజీలో చదువుకునే విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. ఇక్కడ అనేక సమస్యలు విద్యార్థులను వేధిస్తున్నాయి. కాలేజీ ఆవరణలో ఏపుగా పెరిగిన చెట్లు, గుంతల్లో వర్షపు నీళ్లు నిలిచి తరగతి గదుల్లోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మూత్రశాలలు వేర్వేరుగా ఉన్నా అధ్వానంగా తయారయ్యాయి. తలుపులు విరిగిపోయి, మరుగుదొడ్లు పూర్తిగా శిథిలావస్థలో ఉన్నాయి. అపరిశుభ్రంగా ఉండి దుర్వాసన వెదజల్లుతున్నాయి. దీంతో విద్యార్థులు, లెక్చరర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల పట్టింపు లేనితనంతో మూత్రశాలలు నిరుపయోగంగా మారాయి. సమస్యలు తిష్టవేయడం వల్ల కాలేజీకి ఆదరణ తగ్గుతున్నదని అధ్యాపకులు అంటున్నారు.

చూసీచూడనట్లుగా ఇంటర్ విద్యాశాఖాధికారి..

ఇంటర్ విద్యాశాఖాధికారికి ప్రత్యేకంగా కార్యాలయం లేకపోవడంతో వృత్తి విద్య జూనియర్ కాలేజీపైనే ఏర్పాటు చేశారు. ఇంటర్ విద్యాశాఖాధికారి ఉన్న వృత్తివిద్య జూనియర్ కాలేజీలోనే ఎక్కడి సమస్యలు అక్కడే ఉండడంతో విద్యార్థులు, అధ్యాపకులు మండిపడుతున్నారు. గుంతలు పడి అధ్వానంగా ఉన్న కాలేజీ ఆవరణ నుంచే విద్యాశాఖాధికారి లోపలికి వెళ్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఆవరణలో ఏపుగా పెరిగిన చెట్ల నుంచి పాము రావడంతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. సమస్యలపై పలుమార్లు ప్రిన్సిపాల్, ఇంటర్ విద్యాశాఖాధికారికి విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని విద్యార్థులు, అధ్యాపకులు వాపోతున్నారు. వెంటనే కాలేజీలో సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

స్వామి వారిని దర్శించుకుంటున్న ఐజీ తరుణ్ జోషి, కుటుంబ సభ్యులు

ఐనవోలు మల్లికార్జునస్వామిని దర్శించుకున్న ఐజీ తరుణ్‌జోషి

ఐనవోలు, ఆగస్టు 11 : ఐనవోలు మల్లికార్జునస్వామిని ఐజీ తరుణ్ జోషి దర్శించుకున్నారు. ముందుగా స్వామి వారి దర్శనానికి వచ్చిన హైదరాబాద్ ఐజీ తరుణ్‌జోషి, కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పాతర్లపాటి రవీందర్ అర్చక బృందం ఆశీర్వచనాలు చేసి లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించారు. ఆయన వెంట పర్వతగిరి సీఐ శ్రీనివాస్, ఎస్సై శ్రీనివాస్ ఉన్నారు.

నేడు బల్దియా గ్రీవెన్స్

వరంగల్, జూలై 14 : మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు స్థానిక సమస్యలను గ్రీవెన్స్‌లో అధికారుల దృష్టికి తీసుకరావాలని కోరారు. గ్రీవెన్స్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పెరుమాండ్ల లక్ష్మణ్

నాలాలపై ఆక్రమణలను కూల్చివేయాలి

కాశీబుగ్గ, ఆగస్టు 11: వరంగల్‌లోని నాలాలపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆదివారం కాశీబుగ్గలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండ, కాజీపేటతోపాటు 66 డివిజన్లలో పలు చోట్ల 10 ఫీట్లు, 20 ఫీట్లు నాలాలపై అక్రమ నిర్మాణాలు చేపట్టారన్నారు. అలాగే, బఫర్ జోన్‌లో జీప్లస్ వన్, జీప్లస్ టు భవనాలు అక్రమంగా నిర్మించారని, గతేడాది తొమ్మిది సార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. దేశాయిపేట చిన్నవడ్డెపల్లి చెరువు, రామకృష్ణకాలనీ, 34వ డివిజన్ శివనగర్‌లో, మట్టెవాడ కోట చెరువు సమీపంలో, ఉర్సు రంగసముద్రం, కాజీపేట బంధం చెరువు, హసన్‌పర్తి పెద్ద చెరువు సమీపంలో నాలాలపై అక్రమ నిర్మాణాలు చేసినట్లు ఆరోపించారు. పోతన వెంకటేశ్వర్లు, బాస్కుల హరి నారాయణ, గణిపాక క్రాంతికుమార్, సిలువేరు నగేశ్ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

గీసుగొండ, ఆగస్టు 11: వరంగల్ 16వ డివిజన్ కీర్తినగర్ కాలనీకి చెందిన కొంపల్లి రాజు శనివారం ఉదయం ఇంటి నుంచి వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి రాలేదు. దీంతో అతడి భార్య లలిత ఆదివారం ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాబులాల్ తెలిపారు.

నేడు కేయూలో గ్రంథాలయ దినోత్సవం

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 11 : గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ 132వ జయంతి సందర్భంగా సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు కేయూ కేంద్ర గ్రంథాలయంలో లైబ్రేరియన్స్ డే నిర్వహిస్తున్నట్లు కేయూ లైబ్రరీ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమాచార్య తెలిపారు. తెలంగాణ గ్రంథాలయ సంస్థ వరంగల్‌శాఖ, కేయూ కేంద్ర గ్రంథాలయం, లైబ్రరీ సైన్స్ డిపార్టుమెంట్‌లతో సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమానికి రిజిస్ట్రార్ మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా, గ్రంథాలయ మెంబర్ ఇన్‌చార్జి షమిత, గ్రంథాలయ విభాగాధిపతి రాధికారాణి గౌరవ అతిథులుగా పాల్గొంటారన్నారు. గ్రంథాలయ విశ్రాంత ఆచార్యులు రమణయ్య కీలకోపన్యాసం చేస్తారన్నారు. ఎంఎల్ఐసీ కోర్సులో మొదటి ర్యాంక్ విద్యార్థికి బంగారు పతకం ప్రదానం, ఉత్తమ లైబ్రేరియన్ కు సన్మానం, ఉత్తమ చదువరిని అవార్డులతో సన్మానించనున్నట్లు తెలిపారు.

అప్పులు తీర్చలేక యువకుడి ఆత్మహత్య

రంజిత్ కుమార్(ఫైల్)

భీమదేవరపల్లి, ఆగస్టు 11 : చేసిన అప్పులు తీర్చలేనని మనస్తాపం చెంది మారుపాక రంజిత్ కుమార్(30) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ధర్మారం గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. రంజిత్ కుమార్‌కు సోదరి శైలజ ఉన్నది. ఆమె వివాహానికి అప్పు చేశాడు. కాగా, అతడి తండ్రి రాజయ్య పదేళ్ల క్రితం చనిపోగా, ఆ సమయంలోనూ అప్పు ఉంది. ఈ మధ్యకాలంలో ఉన్న పెంకుటిల్లు శిథిలావస్థకు చేరగా మరమ్మతు చేసి రేకుల షెడ్డు నిర్మించేందుకు మరింత అప్పు చేశాడు. వెరసి ఈ అప్పులన్ని కలిపి సుమారు రూ. 8లక్షలు అయ్యాయి. ఇంత అప్పు చెల్లించలేనని మనస్తాపం చెంది రంజిత్ కుమార్ కొత్తకొండలోని ఓ దుకాణంలో పురుగుల మందు కొని ఆలయం వెనుకాల తాగాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూరు ఎస్సై నంద్రు సాయిబాబు తెలిపారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

దామెర, ఆగస్టు 11 : దామెర పోలీస్‌స్టేషన్ పరిధిలోని నడికూడ మండ లం కంఠాత్మకూరు గ్రామ శివారులో పేకాడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై కొంక అశోక్ ఆదివారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బాయి కుమారస్వామి, బాయి శివకుమార్, చిన్న రాజయ్య, గండి సమ్మయ్య, బాయి అన్విత్‌రాజ్ గ్రామ శివారులోని పేకాడుతున్నారు. పక్కా సమాచారం మేరకు ఆ ప్రదేశానికి వెళ్లి పేకాడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1,150, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దామెర : పేకాటరాయుళ్లను అరెస్టు చేస్తున్న పోలీసులు

8 మంది పేకాటరాయుళ్లపై కేసు

ఖిలావరంగల్ : పేకాడుతున్న ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్ తెలిపారు. ఖిలావరంగల్‌లో మేకల రమేశ్ ఇంట్లో పేకాడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఆదివారం టాస్క్‌ఫోర్స్ సీఐ రాజు, ఆర్ఎస్సై భానుప్రకాస్ సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించారు. తూర్పుకోటకు చెందిన సూరిశెట్టి ప్రమోద్, ఎండీ జజీల్, రావుల రమేశ్, తోట శ్రీనివాస్, మేకల రమేశ్, బంగారి సాగర్, బంగారి రాజు, గంగవేని గణేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ.10,290 నగదు, ఏడు మొబైళ్లను స్వాధీనం చేసుకొని మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318996

Wanted Sr.Pastor & Asst Pastor

★ అన్రుహ్పూరా సెంటెనరీ బాప్టిస్ట్ చర్చి, జనగాం మా చర్చి సంఘాన్ని ఆధ్యాత్మిక వృద్ధిలో, ఆరాధనలో మరియు సేవలో నడిపించడానికి మేము దయగల మరియు దూరదృష్టి గల రెవరెండ్ పాస్టర్ మరియు అసోసియేట్ పాస్టర్ కోరుతున్నాము. మరిన్ని వివరాల కోసం దయచేసి సెక్రటరీ మంగోలి సైలాస్ మరియు వైస్ ప్రెసిడెంట్ పగిడిపాటి నంద కిషోర్‌లను సంప్రదించండి: సెల్: 8523811853/9573170003
NTW-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

గర్మిళ్లపల్లి బోనాలతో తరలిన మహిళలు, గ్రామస్తులు

గర్మిళ్లపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

ఐనవోలు, ఆగస్టు 11 : మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో శ్రావణ మాసం సందర్భంగా పోచమ్మ తల్లికి గ్రామస్తులు బోనాలు సమర్పించారు. మహిళలు భక్తి, శ్రద్ధలతో బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

రెవెన్యూ ముసాయిదా బిల్లుపై చర్చ

చర్చలో మాట్లాడుతున్న అధికారులు, వక్తలు

ఖిలావరంగల్, ఆగస్టు 11: కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రెవెన్యూ ముసాయిదా బిల్లు 2024పై సు దీర్ఘంగా చర్చ జరిగింది. డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, టీజేటీఏ ప్రధాన కార్యదర్శి పాక రమేశ్, సెక్రటరీ జనరల్ పుల్‌సింగ్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఎండీ ఇక్బాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విక్రమ్‌కుమార్ పర్యవేక్షణలో ముసాయిదా చర్చ సుదీర్ఘంగా కొనసాగింది. రాజ్యాంగం తరహాలో కొత్త ఆర్వోఆర్ చట్టం రూపకల్పన, స్వాధీనంలో భూమి, చేతిలో పట్టా, రికార్డులో పేరు.. ఈ మూడు ఉన్నప్పుడే ఏ రైతుకైనా సంపూర్ణ హక్కులు దక్కుతాయని, ఈ మూడు కొత్త ఆర్వోఆర్ చట్టంలో ఉన్నట్లు వక్తలు పేర్కొన్నారు.

బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడి మృతి

నల్లబెల్లి, ఆగస్టు 11: బీఆర్ఎస్ రుద్రగూడెం గ్రామ అధ్యక్షుడు అబ్బు జైపాల్‌రెడ్డి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గ్రామానికి చేరుకొని జైపాల్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్ది వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సారంగపాణి, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు, నాయకులు కోటిలింగాచారి, మోహన్‌రెడ్డి, సూరయ్య, సాంబరెడ్డి, అమరేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, రామచంద్రారెడ్డి, వినోద్, వినయ్, సదానందం, మహేశ్‌రెడ్డి, మొగిలి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గీసుగొండ, ఆగస్టు 11: కాకతీయ యూనివర్సిటీలో దూరవిద్యలో డిగ్రీ, పీజీ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు దూరవిద్య కోఆర్డినేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఇంటర్ మెమో, పాస్ ఫొటో, కులం, ఆదాయం సర్టిఫికెట్లు తీసుకొని ధర్మారంలోని ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో అందజేయాలని కోరారు.

శివనగర్‌లో చోరీ

ఖిలావరంగల్, ఆగస్టు 11: శివనగర్‌లో చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, బాధితుల తెలిపిన కథనం ప్రకారం.. శివనగర్ నాలుగు జెండాల సమీపంలో నివాసముంటున్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి కొత్తగట్టు నరసింహమూర్తి తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 5న హైదరాబాద్‌కు వెళ్లాడు. తిరిగి ఆదివారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా తలుపులు తొలగించి ఉన్నాయి. దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో క్లూస్ టీ, డాగ్ స్క్వాడ్‌తో క్లూస్ సేకరించారు. బీరువాలోని రూ. 15 వేల నగదు, 20 తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడని పోలీసులు తెలిపారు. కాగా, సెంట్రల్‌జోన్ డీసీపీ షేక్ సలీమా ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

రాయపర్తిలో దారి దోపిడీ

రాయపర్తి, ఆగస్టు 11: మండలకేంద్రం శివారులోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం దారి దోపిడీ జరిగినట్లు హెడ్‌కానిస్టేబుల్ గుడికందుల రవీందర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని వడ్డేకొత్తపల్లికి చెందిన సాయిని భవిత-వెంకటేశ్వర్లు దంపతులు హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పంథినిలోని ఏకశిలా పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న తమ కుమార్తె పుట్టినరోజు వేడుకలకు హాజరయ్యారు. తిరుగు ప్రయాణంలో బైక్‌పై రాయపర్తి డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయం వద్దకు చేరుకోగానే వెనకాలే ద్విచక్ర వాహనంపై వచ్చిన దుండగులు బ్యాగును లాక్కొని పారిపోయారు. బ్యాగులో 10 గ్రాముల బంగారు గొలుసు, 2.5 గ్రాముల బంగారు ఉంగరం, రూ. 2 వేల నగదు, మొబైల్ ఉన్నట్లు బాధితులు తెలిపారు. ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

స్కావెంజర్ పోస్టుకు దరఖాస్తులు

గీసుగొండ, ఆగస్టు 11: వంచనగిరి కేజీబీవీలో స్కావెంజర్ పోస్టుకు ఈ నెల 16లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో సత్యనారాయణ సూచించారు. అభ్యర్థి 7 తరగతి పాసై మండలానికి చెందిన మహిళ అయి ఉండాలన్నారు. దరఖాస్తుతోపాటు స్టడీ సర్టిఫికెట్, రెండు పాస్‌ఫొటోలతో జిరాక్స్ పత్రాలను పాఠశాలలో అందజేయాలని సూచించారు.

పొదుపుతో రజకులు అభివృద్ధి సాధించాలి

రజక సంక్షేమ సంఘం ఏర్పాటును ప్రకటిస్తున్న నాయకులు

శాయంపేట, ఆగస్టు 11 : మండలంలోని ప్రతిపాక గ్రామంలో రజక సంక్షేమ సంఘం, రజక పొదుపు సంఘాలను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కులస్తులంతా కలిసి సంఘాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘాల అధ్యక్షుడు దురిశెట్టి రంజిత్ కుమార్, కోశాధికారి శాగంటి స్వామి మాట్లాడుతూ.. కుల పెద్ద మనుషులు శాగంటి రాజయ్య, దొరిశెట్టి సాంబయ్య, మామిళ్ళ మల్లయ్య సహకారంతో సంఘాలను ఏర్పాటు చేశామన్నారు. 86 మంది సభ్యులు పొదుపు చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. రజకుల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో కమ్యూనిటీ భవనం నిర్మించుకునేందుకు సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో ఉప కోశాధికారి దురిశెట్టి శ్రీకాంత్, ఆడిటర్ శాగంటి శ్రీనివాస్, కమిటీ సభ్యులు శాగంటి రమేశ్, పోలపల్లి సాంబయ్య, భాస్కర్, పాణి, రజినీకర్, శివ, అరవింద్, భద్రయ్య, సాంబలక్ష్మి పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్సిటీ డిగ్రీ, పీజీ ప్రవేశ గడువు ఈ నెల 31

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 11 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ, బీఎల్ఐసీ, ఎంఎల్ఐసీ, పీజీ డిప్లొమా, పలు సర్టిఫికెట్ కోర్సుల్లో 20 24-25 విద్యా సంవత్సరం ప్రవేశాలకు ఈ నె ల 31 వరకు చివరి తేదీ అని విశ్వ విద్యాల యం వరంగల్ ప్రాంతీయ సంచాలకుడు, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి తెలిపారు. వివరాలకు www.braouonline. in; www.braou.ac.inలో సంప్రదించాలని కో రారు. ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థు లు ట్యూషన్ ఫీజు చెల్లించాలని, అంతకుముం దు చేరి సకాలంలో ఫీజు చెల్లించలేకపోయిన వారు కూడా 18వ తేదీలోగా ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. పూర్తి సమాచారం కోసం సమీపంలోని అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని లేదా విశ్వవిద్యాలయ హెల్ప్‌డెస్క్ నంబర్లు 7382929570/580, 040-23680 290/291/294/295 టోల్ ఫ్రీ 180059 90101లో సంప్రదించొచ్చని పేర్కొన్నారు. డిగ్రీ, పీజీ ఓల్డ్ బ్యాచ్ విద్యార్థులు రెండో, మూడో సంవత్సరంలో ఫీజు సకాలంలో చెల్లించలేకపోయినవారు, 2015-16 విద్యా సంవత్సరం నుంచి 2023-24 వ రకు అడ్మిషన్ పొంది ఉంటే నెట్ బ్యాంకింగ్, క్రెడిట్, డెబిట్ కార్డ్ లేదా టీఎస్ ఆన్‌లైన్ ద్వారా ట్యూషన్ ఫీజు చెల్లించొచ్చని వివరించారు.

రోడ్లు ఇలా.. వెళ్లేదెలా?

న్యూశాయంపేట/శాయంపేట, ఆగస్టు 11 : గ్రేటర్ పరిధిలోని 31వ డివిజన్ హంటర్ రోడ్డు విశాల్ మార్ట్ వెనుక భాగంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై గుంతలు ఏర్పడి వర్షం నీరు నిలిచింది. నిత్యం వాహనాల రాకపోకలతో రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. ఆంజేయస్వామి గుడి, కాలనీలో చుట్టుపక్కల ఇళ్లకు కాలినడకన వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే గుంతలు పూడ్చి నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే శాయంపేట శివారులో ఓ మిల్లు పక్కన ఎస్సారెస్పీ కాల్వ పక్క నుంచి రైతులు పొలాలకు వెళ్లే ప్రధాన రోడ్డు బురదమయంగా మారింది. కాలుతీసి కాలు వేసే పరిస్థితి లేక రైతులు అవస్థలు పడుతున్నారు. ఎడ్ల బండ్లపై ఎరువులు, పంట ఉత్పత్తులను తీసుకెళ్లడంతోపాటు ద్విచక్రవాహనాలపై రైతులు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డంతా బురదతో ఉండడంతో వాహనాలు, బండ్లు జారుతూ కాల్వలో పడిపోయే పరిస్థితి ఉందని వాపోయారు. నడిచి వెళ్దామన్నా అడుగు వేయలేని పరిస్థితి ఉందని, దీంతో ఈ చుట్టూ తిరిగి ప్ర త్యామ్నాయ దారిగుండా ఇబ్బందులు పడుతూ పొలాల వద్దకు వెళ్లాల్సి వస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏండ్లుగా ఇదే పరిస్థితి అని, ఇప్పటికీ ఎవరూ రోడ్డును పట్టించుకోలేదని గతంలో రైతులమే సొంతంగా మొరం పోయించుకున్నట్లు ఓ రైతు చెప్పాడు. వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్న ప్రస్తుత తరుణంలో తాము పంట పొలాల వద్దకు వెళ్లేందుకు దారులను వెతుక్కోవాల్సి వస్తుందని ఆం దోళన చెందుతున్నా రు. ఇప్పటికైనా ప్ర జాప్రతినిధులు, అధికారులు రోడ్డును శా శ్వత ప్రాతిపదికన బాగు చేస్తే రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని కోరుతున్నారు.

శాయంపేట : ఎస్సారెస్పీ కాల్వ పక్కన బురదమయంగా రైతులు వెళ్లే ప్రధాన రోడ్డు

న్యూశాయంపేట : కాలనీలోని రహదారిపై నిలుస్తున్న మురుగు నీళ్లు

మైదానామా? మందుబాబుల అడ్డానా?

- ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో మద్యం సీసాలు
- సంచరిస్తున్న పశువులు
- పట్టించుకోని కళాశాల అధికారులు

ఆర్ట్స్ కాలేజీ మైదానంలో మందుబాబులు తాగిపడేసిన బీరుసీసాలు

ఆర్ట్స్ కాలేజీ మైదానంలో పశువులు

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 11 : సుబేదారిలోని ఆర్ట్స్ కాలేజీ క్రీడా మైదానం మందుబాబులకు అడ్డాగా మారింది. రోజూ రాత్రివేళ మందుబాబులు క్రీడా మైదానానికి వచ్చి మద్యం తాగి సీసాలను అక్కడే పడేసి వెళ్లిపోతున్నారు. కొన్ని చోట్ల సీసాలను పగలకొట్టడంతో కాలేజీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాకర్స్, క్రికెట్ క్రీడాకారులే మైదానాన్ని శుభ్రం చేసుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. పలుమార్లు ప్రిన్సిపాల్, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. చుట్టూ ప్రహరీ ఉన్నా పశువుల పాకగా మారింది.

ఆట స్థలాలు పశువులకు కేంద్రాలుగా మారాయని పలువురు మండి ప డుతున్నారు. ఆర్ట్స్ కాలేజీ సెక్యూరిటీ సిబ్బంది, పోలీసుల గస్తీ లేకపోవడంతో మందుబాబులకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు, వాకర్స్, క్రీడాకారులు కోరుతున్నారు.

పాకాలలో పర్యాటకుల సందడి

ఖానాపురం, ఆగస్టు 11: పాకాల సరస్సు మత్తడి పోస్తూ కనువిందు చేస్తుండడంతో అందాలను వీక్షించేందుకు ఆదివారం పర్యాటకులు భారీగా తరలివ చ్చారు. యువతీ యువకులు మత్తడిలో తడుస్తూ ఆడిపాడి సంతోషంగా గడిపారు. పాకాల తూము పైనుంచి అందాలను వీక్షించారు. బోటింగ్ సౌకర్యాన్ని పునరుద్ధరించకపోవడంపై పర్యాటకులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

మత్తడి వద్ద సందడి చేస్తున్న పర్యాటకులు